indianexpress.com BETA

•




# Lecture on impact of recession on healthcare

**Express News Service**
**Vijayawada, March 1**

THE Lions Club International of Krishna district here today conducted a lecture on care and medical education in which Dr. Mukkamala Appa Rao, President of Non-Resident Indians Academy of Medical Sciences, participated as the chief guest.

Speaking on the occasion he said that with the sub prime crisis the entire world economy tumbled down resulting in the melt down of world economy.

He opined that the current crisis evolved as many people abroad chose to live beyond their means with free flowing unsecured credit being extended by the banks.

India could stand the test of the recession only because of the nationalized banks, he said. The Lions Club district Governor L Shiva Shankar, Vakkalagadda Bhaskar Rao and others participated in the meeting.

# దేశంలోనే వైద్యం వ్యయం తక్కువ : డా॥ముక్కాల

పటమట, మార్చి1, ప్రభాతవార్త

విదేశాలకంటే భారతదేశంలోనే వైద్య ఖర్చులు చాలా తక్కువని ఎన్.ఆర్.ఐ. అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సు అధ్యక్షుడు డా॥ముక్కాల అప్పారావు అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ పటమట ఆధ్వర్యంలో హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎడ్యుకేషన్‌పై హోటల్‌లో సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ అవసరమన్నారు. అమెరికాలో వైద్య సేవల ఖర్చులు అత్యధికంగా ఉంటాయన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేని అమెరికన్లు ఆ దేశంలో వైద్య సేవలు పొందలేరన్నారు.

2012 సంవత్సరానికి అమెరికాలో 2 లక్షల మంది డాక్టర్ల కొరత ఏర్పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆ దేశ ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. వైద్య సేవలలో అమెరికా నాణ్యత ప్రమాణాలు పాటిస్తుందని, టెక్నాలజీలో భారత ముందున్నదన్నారు. లయన్స్ జిల్లాగవర్నర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వైద్యం చికిత్సలలో 18 శాతం సేవలను అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలోని లయన్స్ సభ్యులు అందిస్తున్న సేవల వలన అంతర్జాతీయంగా తమ జిల్లా 324 గుర్తింపు లభించిందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పటమట అధ్యక్షుడు అత్తలూరి వెంకట రవికుమార్ మాట్లాడుతూ తమ క్లబ్ ఈ ఏడాది వెయ్యి కంటి ఆపరేషన్లు నిర్వహించిందన్నారు.

విద్యా యజ్ఞం ద్వారా ఇంజనీరింగ్, ఎం.బి.ఎ., ఇంటర్ విద్యార్థులకు పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. 50 లక్షల రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి వైద్యశాల సి.ఇ.ఓ డాక్టర్ కె.వైద్యనాథన్, ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు ఎం.రాజయ్య, లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ వక్కల గడ్డ భాస్కర రావు, రీజియన్ చైర్మన్ ఎ.నాగమల్లేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.




సెమినార్‌లో ప్రసంగిస్తున్న డాక్టర్ ఎమ్.అప్పారావు, వేదికపై లయన్స్ జిల్లా గవర్నర్ ఎల్.శివశంకర్ తదితరులు

## సంక్షేమ పథకాలకు మద్దతుగా

గాంధీనగర్, మార్చి1, ప్రభాతవార్త